1st Year Happy Work Anniversary.

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

Good for Health — Best for Readers — THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 310 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 06 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 310 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 06 November 2025 PAGES : 8 PRICE : 3/-

## కూటమి ప్రభుత్వంలోనే రైతుకు న్యాయం



ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు
రైతులకు 24 గంటల్లోనే నగదు జమ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్న మంత్రి
గత ప్రభుత్వం రూ.1,670 కోట్ల బకాయిలు పెట్టిందని ఆరోపణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 05)

కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతోనే రైతులకు నిజమైన న్యాయం జరుగుతోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి 51 లక్షల -మిగతా 2లో

## బురద లేని పొలంలో మట్టి అంటకుండా జగన్ పర్యటించారు



జగన్‌ది రైతు పరామర్శ కాదని, దండయాత్ర అని విమర్శ
రైతులు ఓట్లు వేయలేదనే అక్కసుతోనే జగన్ పర్యటించారన్న వెంకన్న
వందల కార్లు, పెయిడ్ ఆర్టిస్టులతో పరామర్శకు వెళ్లారని ఎద్దేవా

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 05)

వైసీపీ అధినేత జగన్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో జరిపిన పర్యటనపై టీడీపీ నేత బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అది రైతులను పరామర్శించేందుకు చేసిన యాత్ర కాదని, ఎన్నికల్లో ఓడించారన్న అక్కసుతో వారిపైకి చేసిన దండయాత్ర అని ఆయన ఘాటుగా విమర్శించారు. రైతులపై ప్రేమ ఉంటే కట్ట మీద పొలాలున్న ప్రాంతంలో పర్యటించాలని సవాల్ విసిరారు. -మిగతా 2లో

## బిహార్‌లో ముమ్మాటికీ మాదే గెలుపు: మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 05)

బిహార్‌లో గత ఇరవై ఏళ్లలో కనీవినీ ఎరగని విజయాన్ని ఎన్డీయే కూటమి ఈసారి సాధించబోతోందని, ఓటర్లు ఆ మేరకు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. 'ఆటవిక రాజ్య' నేతలు చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. బిహార్లో తాను ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు ప్రతిచోటా మునుపటి సభ కంటే భారీగా ప్రజలు వస్తున్నారని, ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొంటున్నారని చెప్పారు. బిహార్‌లో భాజపా-ఎన్డీయే మహిళా కార్యకర్తల్ని ఉద్దేశించి మంగళవారం ఆయన నమో యాప్ ద్వారా ప్రసంగించారు. 'మేరే బూత్.. సబ్‌సే మజ్‌బూత్' (నా పోలింగ్ బూత్ అన్నింటికంటే బలమైనది) -మిగతా 2లో

# భవిష్యత్‌పైనే నా దృష్టి.. టెక్నాలజీయే మన శక్తి

- విజన్ ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్న చంద్రబాబు
- భవిష్యత్ తరాల కోసమే మా ప్రణాళికలన్న ఏపీ సీఎం
- మొంథా తుపాను సమయంలో టెక్నాలజీ వాడి నష్టాన్ని తగ్గించామని వెల్లడి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 05)

"మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా దూరదృష్టితో ప్రణాళికలు రచించడం, ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి టెక్నాలజీని ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగించుకోవడమే సుపరిపాలన లక్ష్యం. భవిష్యత్ తరాలకు సురక్షితమైన, అభివృద్ధి చెందిన ప్రపంచాన్ని అందించడమే మా కర్తవ్యం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. లండన్‌లోని ప్రతిష్ఠాత్మక 'ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్' (ఐవోడీ) పురస్కారాల ప్రదానోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన, తన ప్రభుత్వ విజన్‌ను, భవిష్యత్ కార్యాచరణను ఆవిష్కరించారు.

### గత అనుభవమే భవిష్యత్తుకు మార్గదర్శి

1990లలో ఐటీ రంగం భవిష్యత్తుపై అనేక సందేహాలున్నప్పటికీ, హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు బిల్ గేట్స్‌ను ఒప్పించగలిగానని చంద్రబాబు గుర్తుచేశారు. "ఆనాడు వేసిన బీజాలే ఈనాడు ప్రపంచ ఐటీ రంగంలో తెలుగువారిని కీలక స్థానంలో నిలబెట్టాయి. -మిగతా 2లో



## ఏపీలో అభివృద్ధి వేగం ఇక ఎప్పుడూ ఆగదు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 05)

ఏపీలో అభివృద్ధి వేగం ఇక ఎప్పుడూ ఆగదని మంత్రి నారా లోకేశ్ అన్నారు. బీపీసీఎల్ రామాయపట్నం పోర్టులో దేశంలోనే అతి పెద్ద రిఫైనరీ, పెట్రో కెమికల్ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తోందని చెప్పారు. ప్రాజెక్టుకు అవసరమైన భూమిని రికార్డు సమయంలో కేటాయించామన్నారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. వేగంతో కూడిన సామర్థ్యమే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకతని మంత్రి పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో లోకేశ్ పోస్ట్ చేశారు.

## ట్రంప్‌ను నేరుగా హెచ్చరించిన న్యూయార్క్ కొత్త మేయర్

నెహ్రూ మాటలు గుర్తుచేసిన మమ్‌దానీ
న్యూయార్క్ నగర మేయర్‌గా గెలిచిన భారత సంతతి వ్యక్తి జొహ్రాన్ మమ్‌దానీ
ఈ పదవి చేపట్టిన తొలి ఇండియన్-అమెరికన్ ముస్లింగా చారిత్రక ఘనత



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 05)

అమెరికా రాజకీయాల్లో భారత సంతతికి చెందిన మరో వ్యక్తి చరిత్ర సృష్టించారు. న్యూయార్క్ నగర మేయర్‌గా డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి జొహ్రాన్ మమ్‌దానీ (34) ఘన విజయం సాధించారు. ఈ పదవిని అధిష్ఠించిన తొలి ఇండియన్-అమెరికన్ ముస్లింగా, అత్యంత పిన్న వయస్కుడిగా ఆయన సరికొత్త రికార్డు నెలకొల్పారు. మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై గెలుపొందడం విశేషం. ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, స్వయంగా ప్రచారంలో పాల్గొన్నప్పటికీ ఫలితం లేకపోయింది. విజయం అనంతరం తన మద్దతుదారులను -మిగతా 2లో

## నారా భువనేశ్వరికి పురస్కారాలు.. తెలుగు ప్రజలందరికీ గర్వకారణం నందమూరి బాలకృష్ణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 05)

ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి లండన్‌లో రెండు అంతర్జాతీయ పురస్కారాలను అందుకోవడంపై ఆమె సోదరుడు, -మిగతా 2లో





## కూటమి బలం మరింత పెరుగుతోంది.. జగన్ బలం తగ్గుతోంది

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 05)

కూటమి బలం క్రమంగా మరింత పెరుగుతోందని.. జగన్ బలం తగ్గుతోందని భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం కేసుల్లో అనేక మంది వైకాపా నేతలు ఇరుక్కున్నారన్నారు. ఇటీవల జరిగిన -మిగతా 2లో

## కృష్ణా జిల్లాలో జగన్ పర్యటన అట్టర్‌ఫ్లాప్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 05)

మాజీ సీఎం జగన్ కృష్ణా జిల్లా పర్యటన అట్టర్ ఫ్లాప్ అయిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆయన పర్యటనలో ఎక్కడా రైతులు కనిపించలేదని చెప్పారు. మచిలీపట్నంలో మీడియాతో మంత్రి మాట్లాడారు. జగన్ పర్యటిస్తున్న ప్రాంతాల్లో రైతులు లేక పక్క గ్రామాల నుంచి తెప్పించుకుని పబ్లిసిటీ స్టంట్లు చేశారని విమర్శించారు. పొలం -మిగతా 2లో



## ఏపీలో మొంథా తుఫాను పంటనష్టం నమోదుకు గడువు పొడిగింపు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 05)

మొంథా తుపాను పంటనష్టం నమోదుకు గడువు మరో రెండు రోజులు పొడిగించినట్లు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు."రాష్ట్రంలో ఈ-క్రాప్ నమోదు వందశాతం జరిగింది. తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం. ఈ-క్రాప్ నమోదు చేయలేదని జగన్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఆయనకు నచ్చిన ప్రాంతానికి వస్తే.. నేనూ వస్తాను. ఈ-క్రాప్ నమోదు అయిందో లేదో చూపిస్తా" అని అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. శ్రీకాకుళం జిల్లా సమీక్ష మండలి సమావేశంలో అచ్చెన్నాయుడుతో పాటు పాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కలేదా?

కాశీబుగ్గ ఘటన ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్న బొత్స
ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకే డైవర్షన్ పాలిటిక్స్ అని విమర్శ
నకిలీ మద్యం కేసులో టీడీపీ నేతలపై ఎందుకు చర్యలు లేవని ప్రశ్న

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 05)

వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఏపీలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రైతుల సమస్యలు, కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన వంటి పలు అంశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఆయన ఎండగట్టారు. ప్రకృతి విపత్తులతో రైతులు తీవ్రంగా నష్టపోతే ప్రభుత్వం నుంచి కనీస భరోసా కరవైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడిన బొత్స, తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. "వైసీపీ హయాంలో రైతులకు గిట్టుబాటు ధర, సబ్సిడీ అందించడంతో పాటు పంటల బీమా ప్రీమియంను కూడా ప్రభుత్వమే చెల్లించింది. కానీ ఈ ప్రభుత్వం ఆ భారాన్ని రైతులపైనే మోపుతోంది. -మిగతా 2లో



# భవిష్యత్‌పైనే నా దృష్టి.. టెక్నాలజీయే మన శక్తి

ఆ దూరదృష్టితోనే నేడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రాధాన్యాన్ని గుర్తించాం. దీని ఫలితంగానే, అమెరికా బయట గూగుల్ తన అతిపెద్ద ఏఐ కేంద్రాన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తోంది" అని ఆయన వివరించారు. భౌగోళిక రాజకీయ మార్పులు, వాతావరణ సంక్షోభం వంటి సవాళ్లను ఎదుర్కోవాలంటే పక్కా ప్రణాళిక, విజన్ తప్పనిసరని ఆయన స్పష్టం చేశారు.

**ప్రజల కోసమే టెక్నాలజీ**

టెక్నాలజీని కేవలం అభివృద్ధి కోసమే కాకుండా, ప్రజలకు సేవలను మరింత చేరువ చేయడానికి, వారిని ఆపదల నుంచి కాపాడటానికి వినియోగిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "ఇటీవల రాష్ట్రాన్ని తాకిన 'మొంథా' తుపాను సమయంలో టెక్నాలజీ ఆధారిత రియల్-టైమ్ గవర్నెన్స్ ద్వారా కచ్చితమైన అంచనాలు వేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం. పాలనలో పారదర్శకత పెంచేందుకు, ప్రజలకు సేవలను సులభతరం చేసేందుకు 700కు పైగా సేవలను నేరుగా వాట్సాప్ ద్వారానే అందిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

**పెట్టుబడులకు స్వర్గధామం ఆంధ్రప్రదేశ్**

వ్యాపార నిర్వహణలో వేగానికి ప్రాధాన్యమిస్తూ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని చంద్రబాబు అన్నారు. ఈ విధానాల ఫలితంగానే కేవలం ఏడాది కాలంలోనే ఆంధ్రప్రదేశ్ 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించిందని వెల్లడించారు. భారత్-యూకే మధ్య వాణిజ్య బంధం బలపడుతోందని, ఇది ఇరు దేశాల అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "భారత్ తన 100వ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందన్న విశ్వాసం నాకుంది" అని ఆయన అన్నారు. వాతావరణ మార్పులు ప్రపంచానికి అతిపెద్ద సవాలని, 'వసుధైక కుటుంబం' స్ఫూర్తితో దేశాలన్నీ కలిసికట్టుగా పనిచేసి భవిష్యత్ తరాలకు మంచి ప్రపంచాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, పురస్కారాలు అందుకున్న తన సతీమణి నారా భువనేశ్వరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలోనే రైతుకు న్యాయం

మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఆయన వెల్లడించారు. విజయవాడలోని సివిల్ సప్లై భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.

సుమారు రూ.12,200 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 4,041 రైతు సేవా కేంద్రాలు, 3,803 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేశామని, 16,700 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో పాల్గొంటారని వివరించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని 6 కోట్ల గోతాలను అందుబాటులో ఉంచామన్నారు.

**గత ప్రభుత్వ నిర్వాకం.. మా ప్రభుత్వ పారదర్శకత**

గత ప్రభుత్వం రైతులకు రూ.1,670 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లిందని, ధాన్యం డబ్బులను 6 నుంచి 9 నెలల వరకు చెల్లించకుండా ఇబ్బంది పెట్టిందని నాదెండ్ల మనోహర్ విమర్శించారు. అయితే, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 87 శాతం ధాన్యం డబ్బులను కేవలం 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసిందని గుర్తుచేశారు. ఈసారి ఆ సమయాన్ని 24 గంటలకు తగ్గించేందుకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. తేమ శాతం కొలతలో పారదర్శకత కోసం ఒకే కంపెనీకి చెందిన యంత్రాలను వాడతామని, అవసరమైతే బ్లూటూత్ ద్వారా రీడింగ్ తీసుకునే వ్యవస్థ ఏర్పాటు చేస్తామని చెప్పారు. వాట్సాప్‌లో అని మెసేజ్ చేయడం ద్వారా రైతులు తమ ధాన్యం అమ్మకం షెడ్యూల్ చేసుకునే సౌకర్యాన్ని కూడా కల్పించామన్నారు.

**కొత్త పథకాలు, రైతులకు భరోసా**

జనవరి నుంచి రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి కిలో గోధుమపిండిని రూ.18కే అందిస్తామని మంత్రి ప్రకటించారు. ఇందుకోసం 2,400 మెట్రిక్ టన్నుల గోధుమపిండిని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. నవంబర్ మాసంలో వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు 50 వేల టార్పాలిన్‌లను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు.

ఈ-క్రాప్‌లో పంట నష్టాన్ని నమోదు చేస్తే ప్రభుత్వం ధాన్యం కొనదంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దాన్ని ఎవరూ నమ్మవద్దని మంత్రి కోరారు. ఈ-క్రాప్‌లో నమోదైన ప్రతి గింజనూ నూటికి నూరు శాతం కొనుగోలు చేసి తీరుతామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటికే 39.51 లక్షల ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు

## మొదటి పేజీ తరువాయి

పూర్తయిందని, 85 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ వైస్ చైర్మన్-ఎండీ ఢిల్లీ రావు, డైరెక్టర్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# పొలంలో మట్టి అంటకుండా జగన్ పర్యటించారు

విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... వందల కార్లు, బైక్‌లు, పెయిడ్ ఆర్టిస్టులతో మందీ మార్బలంతో పరామర్శకు వెళ్లిన ఏకైక నాయకుడు జగన్ అని ఎద్దేవా చేశారు. రైతుల వద్దకు పరామర్శకు వెళ్లి పూలు చల్లించుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జగన్ పర్యటన చూస్తే ఆనందంతో వెళ్లినట్లు ఉంది తప్ప, రైతుల బాధలు పంచుకోవడానికి వెళ్లినట్లు లేదని వ్యాఖ్యానించారు. అసలు తుపాను సమయంలో జగన్ ఎక్కడున్నారని వెంకన్న నిలదీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, లోకేశ్ రాత్రింబవళ్లు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. చంద్రబాబు తుపాను హెచ్చరికల సమయం నుంచే యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని, నష్టాన్ని తగ్గించేందుకు కృషి చేశారని తెలిపారు. వ్యవసాయం గురించి జగన్‌కు ఏం తెలుసని బుద్దా వెంకన్న ప్రశ్నించారు. "నీ తాతది గ్రానైట్, నీ తండ్రిది ఫ్యాక్షన్, నీది దగా వ్యాపారం" అంటూ వ్యక్తిగత విమర్శలు చేశారు. కేవలం ఫొటోల కోసం బురద లేని పొలంలో మట్టి అంటకుండా జగన్ పర్యటించారని సెటైర్లు వేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పొలంలో అడుగుపెట్టని వ్యక్తి, ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు పడి లేచిన కెరటం వంటి వారని, అలాంటి నేతకు వార్నింగ్ ఇచ్చే అర్హత, స్థాయి జగన్‌కు ఉన్నాయా? అని మండిపడ్డారు. జగన్ విధ్వంసకర పాలన అందించారు కాబట్టే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసి ఇంట్లో కూర్చోబెట్టారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా జగన్ ఇలాంటి దండయాత్రలు మానుకుని ప్రజల కోసం పనిచేయాలని హితవు పలికారు.

# బిహార్‌లో ముమ్మాటికీ మాదే గెలుపు: మోదీ

అనే సంకల్పంతో భాజపా మహిళా కార్యకర్తలు అమోఘమైన కృషి చేస్తున్నారని ప్రధాని ప్రశంసించారు. "బిహార్ ఎన్నికలను నేనెంతో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాను. అందువల్ల ఎన్డీయేదే గెలుపు అని ఖాయంగా చెప్పగలను. విజయంపై నాకెలాంటి సందేహం లేదు. పోలింగ్ మాత్రం ఇంకా పెరగాలని కోరుకుంటున్నాను. మహిళల సులభతర జీవనాన్ని మెరుగుపరడానికి, వారికి సాధికారత కల్పించడానికి ఎన్డీయే సర్కారు కట్టుబడి ఉంటుంది" అని ఆయన చెప్పారు. ఎన్డీయే విజయం కోసం బిహార్ ప్రజలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని చెప్పిన ఓ మహిళతో మోదీ మాట్లాడుతూ- పేదలు, దళితులు, మహా దళితులు, బీసీలు, అత్యంత వెనుకబడిన వర్గాల్లోనూ ఇదే భావన ఉందని అన్నారు.

# కూటమి బలం మరింత పెరుగుతోంది.. జగన్ బలం తగ్గుతోంది

పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో వైకాపా బలం బాగా తగ్గిపోయిందని పేర్కొన్నారు. తాము జగన్‌కు చెక్ పెట్టబోతున్నామన్నారు. ఆయనకు అధోగతి తప్పదని.. ప్రజలే ఛీకొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయని విమర్శించారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో వైకాపాను ప్రజలు తరిమికొట్టారని చెప్పారు.

"కేంద్రం ఎంపిక చేసిన ఆరు రాష్ట్రాల్లో మనం కూడా ఉన్నాం. పూర్వోదయ పథకం కింద మన రాష్ట్ర ప్రాజెక్టులకు కూడా నిధులు వస్తాయి. దీని కింద రూ.65 వేల కోట్లు కేటాయిస్తారు. రాష్ట్రానికి 4 విమానాశ్రయాలు.. సాగరమాల కింద 4 పోర్టులు వస్తున్నాయి. మిగతా రాష్ట్రాల కంటే మనకే ఎక్కువ టిడ్కో ఇళ్లు మంజూరు చేస్తున్నారు. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయింది. జీఎస్టీ-2 ద్వారా ప్రజలకు అనేక లాభాలు కలుగుతున్నాయి" అని ఆదినారాయణ రెడ్డి అన్నారు.

# ప్రజల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కలేదా?

ఇప్పటివరకు పంట నష్టంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. సీఎం, మంత్రుల మాటలు తప్ప చేతల్లో ఏమీ కనిపించడం లేదు" అని విమర్శించారు. రైతుల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై బొత్స తీవ్రంగా స్పందించారు. అది ప్రైవేట్ ఆలయమని చెప్పడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. "ఎక్కువ మంది భక్తులు వస్తారని అంచనా వేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? ప్రజల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కలేదా?" అని నిలదీశారు. తిరుపతి, సింహాచలం ఘటనల నుంచి ప్రభుత్వం ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని ఆయన విమర్శించారు.

ప్రభుత్వ వైఫల్యాలు బయటపడిన ప్రతిసారీ ఏదో ఒక అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మరల్చడం కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారిందని బొత్స ఆరోపించారు. నకిలీ మద్యం కేసులో టీడీపీ నేత జయచంద్రారెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గతంలో డ్రగ్స్ కేసులోనూ టీడీపీ నేతలను వదిలేశారని గుర్తుచేశారు. ఇదే సమయంలో ఎల్లో మీడియాను చూస్తుంటే నవ్వాలో, ఏడవాలో అర్థం కావడం లేదంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. భోగాపురం విమానాశ్రయం విషయంలో నిర్మాణానికి అవసరమైన అప్రోచ్ రోడ్లు, ఇతర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. రైతులు, వైద్యం, విద్య, భక్తుల భద్రత వంటి ఏ అంశంలోనూ ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బొత్స విమర్శించారు.

# కృష్ణా జిల్లాలో జగన్ పర్యటన అట్టర్‌ఫ్లాప్

గట్లపై ఫొటోలకు స్టిల్స్ ఇచ్చారన్నారు. తుపాను తీరం దాటిన తొమ్మిది రోజుల తర్వాత పరామర్శ పేరుతో రాజకీయ డ్రామా సృష్టించారని చెప్పారు. "జగన్ పర్యటన ఆద్యంతం పచ్చి అబద్ధాలతో సాగింది. ఆయన మాట్లాడిన మాటల్లో ఒక్క నిజం కూడా లేదు. కేవలం ప్రభుత్వంపై బురదజల్లేందుకే ప్రయత్నించారు. జగన్ దిగిన పొలాల్లో ఎక్కడా వర్షపు నీరు నిలిచి లేదు. పంట కాలువలను బాగు చేయడం వల్లే పంట పొలాల్లో నిలిచిన నీరు ఎప్పటికప్పుడు కాలువల గుండా వెళ్లిపోయింది. ఫలితంగా రైతులు చాలా వరకు నష్టపోకుండా చూడగలిగాం. వైకాపా ఐదేళ్ల పాలనలో కాలువల్లో చారడు మట్టి కూడా తీయలేదు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌పై విమర్శలు చేసే అరత జగన్‌కు లేదు. తల్లి, చెల్లిని పట్టించుకోని వ్యక్తి చంద్రబాబుపై విమర్శలు చేయడం సిగ్గుచేటు.

తుపాను సహాయ చర్యలపై చంద్రబాబు, లోకేశ్ ఆర్టీజీఎస్ నుంచి నిరంతరం ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. తుపాను తీరం దాటిన మరుసటి రోజే ఏరియల్ సర్వే ద్వారా పంట నష్టాన్ని సీఎం పరిశీలించారు. ఆ మరుసటి రోజే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షేత్రస్థాయి పర్యటన చేసి పంట నష్టం అంచనాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.82 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనాలు తయారు చేశాం. పంట నష్టం నమోదుపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం. ప్రాణ నష్టం లేకుండా ప్రభుత్వ యంత్రాంగం విశేషంగా కృషి చేసింది. తుపాను సమయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతతో పని చేశారు. పని చేసే అధికారులను అవమానపర్చే విధంగా జగన్ మాట్లాడిన తీరు గర్హనీయం. వైకాపా హయాంలో క్రాప్ హాలిడే ప్రకటించిన రోజులను జగన్ గుర్తు తెచ్చుకోవాలి" అని కొల్లు రవీంద్ర అన్నారు.

## నారా భువనేశ్వరికి పురస్కారాలు.. తెలుగు ప్రజలందరికీ గర్వకారణం నందమూరి బాలకృష్ణ

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. భువనేశ్వరికి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. "లండన్‌లోని మే ఫెయిర్ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రెండు విశిష్ట పురస్కారాలను నారా భువనేశ్వరి అందుకోవడం మా కుటుంబానికి, తెలుగు ప్రజలందరికీ గర్వకారణం. సమాజసేవలో చూపిన దృఢమైన నిబద్ధత, నైతిక విలువలతో కూడిన నాయకత్వానికి గుర్తింపుగా ఆమెకు 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్-2025', హెరిటేజ్ ఫుడ్స్‌కు గోల్డెన్ పీకాక్ అవార్డులు లభించాయి. భువనేశ్వరి దూరదృష్టి, కృషి, నిజాయతీ, ప్రజల పట్ల ఉన్న సేవాభావానికి అంతర్జాతీయ స్థాయిలో లభించిన గొప్ప గౌరవం ఈ పురస్కారాలు. ఆమె విలువలు, సేవా స్ఫూర్తి మనందరికీ ఆదర్శం" అని బాలకృష్ణ పేర్కొన్నారు.

# ట్రంప్‌ను నేరుగా హెచ్చరించిన న్యూయార్క్ కొత్త మేయర్

ఉద్దేశించి జొహ్రాన్ ప్రసంగించారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చారిత్రక ప్రసంగం 'ట్రిస్ట్ విత్ డెస్టినీ'లోని వాక్యాలను గుర్తుచేసుకున్నారు. "ఒక శకం ముగిసి, నవశకం వైపు అడుగు వేస్తున్నప్పుడు చరిత్రలో ఇలాంటి క్షణాలు అరుదుగా వస్తాయి. సుదీర్ఘ అణచివేతకు గురైన జాతి గళం వినిపించిన సమయం ఇది" అని తన గెలుపును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా డొనాల్డ్ ట్రంప్‌ను నేరుగా హెచ్చరించడం చర్చనీయాంశమైంది. "ట్రంప్, మీరు ఇదంతా చూస్తున్నారని నాకు తెలుసు. మీకు చెప్పడానికి నా దగ్గర నాలుగు మాటలున్నాయి. మీరు మాలో ఎవరినైనా చేరుకోవాలంటే, మా అందరినీ దాటి రావాలి" అని సవాల్ విసిరారు. సోషలిస్టు భావజాలం కలిగిన జొహ్రాన్, ఉగాండా జాతీయుడైన మహమూద్ మమ్‌దానీ, ప్రఖ్యాత భారతీయ సినీ దర్శకురాలు మీరా నాయర్‌ల కుమారుడు. తన ప్రసంగంలో తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ, "నన్ను తీర్చిదిద్దింది మీరే. మీ కుమారుడినైనందుకు గర్వంగా ఉంది" అని అన్నారు. వచ్చే ఏడాది జనవరి 1న తాను మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు జొహ్రాన్ వెల్లడించారు. అనంతరం మేయర్ ఆఫీస్‌కు సంబంధించిన దృశ్యాలను సోషల్ మీడియాలో పంచుకున్నారు.

# కలెక్టరేట్‌ను సుందరంగా తీర్చి దిద్దాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 5)**



కలెక్టరేట్‌ను సుందరంగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్ లో జరుగుతున్న మరమ్మతు పనులను జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయం ప్రాంగణమంతా ఆయన పర్యటించారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని ప్రతి విద్యుత్ స్తంభానికి ఒక విద్యుత్ దీపం ఏర్పాటు చేయాలని మున్సిపల్ డిఈని కలెక్టర్ ఆదేశించారు. డిఎంఎఫ్ నిధులతో చేపట్టిన కలెక్టర్ కార్యాలయ భవనం మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. వర్షాకాలంలో భవనం ఉరుస్తునందున స్లాబ్ కి పైభాగంలో కాంక్రీట్ తో ప్లాస్టింగ్ చేయాలని సూచించారు. దస్త్రాలను నిల్వ చేయడానికి ప్రత్యేక గది లేకపోవడంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు కలెక్టరు దృష్టికి తెచ్చారు. భవనంపై భాగంలో రికార్డుల రూము నిర్మించాలని ఆర్ అండ్ బి డిఈ, కలెక్టరేట్ ఏవోలకు తెలిపారు.

కార్యాలయం భవనానికి అన్ని వైపులా విద్యుత్ దీపాలు ఉండాలన్నారు. అలాగే కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో రాత్రివేళ చీకటి లేకుండా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. మిగిలిపోయిన రహదారి నిర్మాణం, మరమ్మతు పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు. చేపడుతున్న పనులను ప్రణాళికబద్ధంగా ప్రజా ప్రయోజనం దృష్టిలో ఉంచుకొని పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ కార్యాలయానికి వచ్చేముందు వైపు ఫ్లైఓవర్ కు ఇరువైపులా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, మున్సిపల్ డిఈ, ఆర్అండ్‌బి ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.



# మద్యపానమే అతని ప్రాణం తీసిందా? పొట్ట నిండా తాగి ప్రాణం తీసుకున్న వ్యక్తి

**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 5)**



కడుపునిండా మద్యం తాగి పూర్తిగా మతిస్థిమితం కోల్పోయి కల్వర్టర్ పై పరుండి మధ్య రాత్రి సమయంలో కల్వర్టర్ పక్కనే ఉన్న నీటిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం పుల్లలచెరువు మండలంలోని ముటుకుల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని శతకోడు గ్రామానికి చెందిన మాకం నాసరయ్య (43) అనే వ్యక్తి పత్తి కూలీ పనుల నిమిత్తం ఇటీవల కుటుంబ సభ్యులతో కలిసి తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ ప్రాంతానికి వలస వెళ్లాడు. ఈ నెల పెన్షన్ తీసుకోవడానికి స్వగ్రామానికి వచ్చిన నాసరయ్య మంగళవారం ముటుకుల గ్రామానికి వెళ్లి అక్కడ మద్యం సేవించినట్లు గ్రామస్తులు తెలిపారు. అనంతరం రహదారి పక్కన ఉన్న గచ్చు కల్వర్ట్ మీద పడుకున్నాడు. రాత్రి సమయంలో మద్యం మత్తులో జారిపడి పక్కనే పొలంలో పడిపోవడంతో ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు గుర్తించారు. తాగవల్సిన దాని కన్నా ఎక్కువ మద్యం సేవించడం వలన కల్వర్టు పక్కనే ఉన్న నీటిలో పడటం వలన ఊపిరాడక చనిపోయి ఉండవచ్చునని స్థానికులు భావిస్తున్నారు. అక్కడ గుమి కూడిన జనం అతనే పొట్ట నిండతాగి ప్రాణం తీసుకున్నాడని పలువురు భావిస్తున్నారు. మృతుడికి భార్యతో పాటు ముగ్గురు సంతానం (ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు) ఉన్నారు. ఈ ఘటనతో నాసరయ్య కుటుంబంతో పాటు, శతకోడు గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# అందుబాటులో యూరియా మండల వ్యవసాయ అధికారిణి జోష్నాదేవి

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 5)**

మండల కేంద్రమైనతర్లుపాడు లోనిస్థానికవ్యవసాయకార్యాలయంలో యూరియా, 20, 20, 013 రకాల మందులను రైతులకు అందజేయనున్నట్లు అధికారులు తెలియజేశారు. కావలసిన రైతుసోదరులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను అందజేసి మందులు పొందవచ్చున్నారు. యూరియా ఒక బస్తాఖరీదు రూ.270, 20,20,013 ఒక బస్తా ఖరీదు రూ.1370ల చొప్పున చెల్లించి తీసుకెళ్లాలని తెలిపారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను కలిసిన మూలే

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 5)**

ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో కనిగిరి మండలం తాళ్లూరు సర్పంచ్ మూలే మాలకొండరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాలకొండారెడ్డిని (తరువాయి 4లో...)



# భారతదేశంలోనే సూర్యులంక బీచ్ ఒక మంచి పర్యాటక బీచ్‌గా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 5)**

భారతదేశంలోనే సూర్యులంక బీచ్ ఒక మంచి పర్యాటక బీచ్‌గా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం సూర్యులంక బీచ్ పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ కారణంగా సూర్యులంక బీచ్ లో గుంటలు పడి, లోతు ఎక్కువగా ఉన్నందున పర్యాటకులను బీచ్ సందర్శనకు నిషేధించినందున, కార్తీక మాసం సందర్భంగా ప్రజల సముద్ర స్నానాల నిమిత్తం బీచ్ సందర్శనకు అనుమతి, ప్రస్తుత పరిస్థితుల పై ఆయన అధికారులను ఆరా తీశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మారినందున, ఇవే పరిస్థితుల కొనసాగితే రెండు రోజుల్లో బీచ్ లో ఏర్పడిన గుంతలు పూడిపోయి యదాస్థితికి వస్తుందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సూర్యులంక బీచ్‌ను సర్వాంగ సుందరంగా ఉంచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. సూర్యులంక బీచ్ లో ఒక సమగ్ర నిర్మాణం జరగాలని ఆయన అన్నారు. సూర్యులంక బీచ్ లో గస్తీ కొరకు పర్యాటక మిత్ర సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆ సిబ్బందిని గుర్తించేందుకు యూనిఫామ్ ఇవ్వాలని, వారు మాట్లాడుకునేందుకు వాకి టాకీలు అందించాలని ఆయన అన్నారు. సూర్యులంక బీచ్ లో వివిధ శాఖలు నిర్వహించే పనులను నిర్ణయించాలని, బీచ్ ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. సూర్యులంక బీచ్ లో ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలకు సీసీ కెమెరాలు, పిఎ పరికరములు, లైట్లు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలను సూర్యులంక స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు లింక్ చేయాలని, స్తంభాలకు ఏర్పరిచిన పరికరములు ఎల్లవేళలా పని చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సూర్యులంక బీచ్ లోని తుఫాను షల్టర్ ను పునరుద్ధరించి ఉపయోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. తుఫాను సంభవించినప్పుడు ప్రజలను, మత్స్యకారులను కాపాడేందుకు కావలసిన లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్ లు, పవర్ స్ప్రాలు, తాళ్లు, బీచ్ బగీలు అన్ని అందుబాటులో ఉండాలని, కావలసిన పరికరంల కొరకు ప్రతిపాదనలు

4

# మొంథా తుఫాను బాధితులకు పరిహారం తక్షణమే పంపిణీ చేయాలి

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 5)**

మొంథా తుపానుకు నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని తక్షణమే పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. నష్టపరిహారం పంపిణీపై బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిహారం అందించాలని కలెక్టర్ చెప్పారు. పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందిన 9,956 మంది బాధితులకు నగదు, నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం ప్రకటించినట్లుగా 13వేల 74 మంది మత్స్యకారులకు, 8,260 మంది చేనేతలకు పరిహారాన్ని పంపిణీ చేయాలన్నారు. పరిహారం పంపిణీలో జాప్యం చేయరాదన్నారు. విధి నిర్వహణలో నిర్లిప్తంగా ఉంటే క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. పరిహారం నగదును నేరుగా అర్హులైన వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయాలన్నారు. 24 గంటల్లో పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైస్ కార్డుల పంపిణీ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. పంట నష్టం అంచనాల సర్వే వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. (తరువాయి 4లో...)





4

# ప్రకాశం జిల్లా రిజిస్టర్ కార్యాలయం పై ఏసీబీ దాడులు

### ముందస్తుగా జాగ్రత్త పడ్డ కార్యాలయ సిబ్బంది
### కిటికీలో నుండి రూ.30 వేలు బయటికి విసిరి వేత
### మరికొంత నగదును పట్టుకున్నట్లు అధికారుల స్పష్టీకరణ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)**

జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం పై బుధవారం ఏసీబీ దాడులు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో అన్ని రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ దాడులు నిర్వహించింది. అందులో భాగంగా జిల్లా రిజిస్టర్ కార్యాలయం పై కూడా దాడులు నిర్వహించినట్లు ఏసిబి ఇన్స్‌పెక్టర్ రమేష్ తెలిపారు. అయితే తమను గమనించిన కొందరు వ్యక్తులు కార్యాలయం కిటికీలో నుండి రూ.30వేలు నగదును బయటకు పడవేశారని, మరో రూ.10 వేలు కార్యాలయ బాత్ రూంలో పడవేశారని, వాటితో పాటుగా పలు రికార్డులను స్వాధీనం చేసుకున్న అని తెలిపారు. అంతేకాకుండా మరికొందరు ప్రైవేటు వ్యక్తుల నుండి కూడా నగదు స్వాధీనం చేసుకున్నట్లు వ్యవహరించారు. పూర్తి వివరాలను త్వరలో తెలియపరుస్తావని, దాడులు కొనసాగుతాయని ఈ సందర్భంగా రమేష్ వివరించారు.

### వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

### భక్తులను ఆకట్టుకున్న శివయ్య ప్రతిమ

### పటిష్ట బందోబస్తు నిర్వహించిన సిఐ, ఎస్ఐ

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 5)**

పొదిలి శ్రీ నిర్మమహేశ్వరస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. బుధవారం తెల్లవారుజామున నుంచి భక్తులు ఆలయానికి పోటెత్తారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయ ఆవరణలో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ అధికారులు, ఛైర్మన్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. బుధవారం రాత్రి మార్కాపురం (తరువాయి 4లో...)

# వైభవోపేతంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

## జ్వాలా తోరణం వెలిగించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దంపతులు







# వైభవోపేతంగా కార్తీక పౌర్ణమి వేడుకలు















ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వసంతలక్ష్మి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అధికారులు, చైర్మన్, టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. తొలుత స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ఎమ్మెల్యే దంపతులకు స్వామి వారి వేద ఆశీర్వచనాలు అందించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వయంగా భక్తులకు వడ్డించి ప్రారంభించారు. అనంతరం శివాలయం ఆవరణలో ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన శివయ్య ప్రతిమ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పూలమాలలు వేసి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. తదనంతరం శివాలయంలో ఏర్పాటు చేసిన జ్వాలా తోరణానికి తొలుత పూజలు నిర్వహించి అనంతరం జ్వాలా తోరణం దీపాలతో వెలిగించడంతో ఆలయంలో భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. శివుని దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నారాయణరెడ్డి, ఆలయ ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, పొదిలి మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, తానికొండ వెంకట్రావు, కొనకనమిట్ల మండల మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, గొంట్ల రవికుమార్, పొదిలి ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, గునుపూడి మాధవి, వరికుంట్ల సురేఖ, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తదుపరి ఆలయ కమిటీ ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య దంపతులు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వసంత లక్ష్మి దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించి ఘనంగా సత్కరించారు. పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్, ఎస్ఐ వి వేమనలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వయంగా కార్తీక పౌర్ణమి వేడుకల్లో పాల్గొని పర్యవేక్షించారు. సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి భక్తులకు స్వామి వారి దర్శనం ప్రశాంతంగా అయ్యేందుకు చర్యలు చేపట్టారు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను కలిసిన మూలే



ఆప్యాయంగా పలుకరించి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి పై అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, అందుకు తగినట్లుగా ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని సూచించారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు తప్పక న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారని సర్పంచ్ మాలకొండారెడ్డి వెలుగు ప్రతినిధికి తెలిపారు.

# భారతదేశంలోనే సూర్యలంక బీచ్ ఒక మంచి పర్యాటక బీచ్‌గా తీర్చిదిద్దాలి

తయారు చేయాలని కలెక్టర్ డి పి ఓ కు సూచించారు. పరికరాలను కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నామని, వాటి నిర్వహణను సమర్ధంగా నిర్వహించాలని ఆయన అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, బాపట్ల టౌన్ డిఎస్పి రామాంజనేయులు, బాపట్ల తహసిల్దార్ సలీమా, సూర్యలంక స్టేషన్ హౌస్ ఆఫీసర్ పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా రిజిస్టర్ కార్యాలయం పై ఏసీబీ దాడులు







# మొంథా తుఫాను బాధితులకు పరిహారం తక్షణమే పంపిణీ చేయాలి




జిల్లాలో 18 వేల 486 మంది రైతుల భూములు సర్వే చేసినట్లు వివరించారు. 36,818 ఎకరాల భూమిలో పంటలకు నష్టం జరిగిందన్నారు. 12,888 ఎకరాల భూమిలో పంటలు దెబ్బతిన్నాయని ధ్రువకరిస్తూ అధికారులు అధికారికంగా నివేదించారన్నారు. మిగిలిన ప్రాంతాలలో సర్వే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. గతేడాది పొగాకు పంట సాగు చేసిన వారి పొగాకు పంట పొలంలోనే ఉండి తడిచిపోతే వాటిని ప్రత్యేకంగా నమోదు చేయాలన్నారు. పొగాకు పంట నష్టం వివరాలు స్పష్టంగా నివేదించాలన్నారు. పొగాకు పంటపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఈ క్రాప్ బుకింగ్ లో ఇప్పటివరకు బాపట్ల జిల్లాలో 1,66,263 ఎకరాల పంటల సాగు వివరాలను నిక్షిప్తం చేశామన్నారు. ఈ క్రాప్ నమోదుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 1,060 గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, వ్యవసాయ శాఖ ఏడి అన్నపూర్ణ, డీఎస్ఓ జమీర్ బాషా, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, మార్క్ ఫెడ్ జిఎం కరుణశ్రీ, తహసిల్దార్లు, ఆయా శాఖల మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్, బస్సుల పై పోలీసుల ప్రత్యేక డ్రైవ్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు రెండవ రోజు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్కూల్ బస్సులు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, లారీలు, వ్యాన్లు ఇతర వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా నిన్న జరిగిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో మొత్తం 39 టీమ్‌లు ఏర్పాటుచేసి 1,460 వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీల్లో 19 వాహనాలపై కేసులు నమోదు చేయగా, సరైన పత్రాలు లేకపోవడం మరియు ఇతర లోపాల కారణంగా 9 వాహనాలను సీజ్ చేయడంతో పాటు రూ.27,500 జరిమానా విధించబడింది. రెండవ రోజు ఉదయం నుండి 39 టీంలతో పోలీసులు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, పత్రాలను పరిశీలించారు. మోటార్ వాహన చట్టం ప్రకారం, ప్రతి వాహనంలో ప్రమాదం సంభవించిన సందర్భంలో అవసరమైన అత్యవసర పరికరాలు ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పోలీసులు పూర్తిగా పరిశీలిస్తున్నారు. ఎద్దైన జరగరాని ఘటన జరిగినప్పుడు అత్యవసర తలుపుల పనితీరు, గాజు బ్రేకర్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు వంటివి పని చేస్తున్నాయా లేదా అనేది వాహనాలు వద్దే పోలీసు సిబ్బంది ట్రయల్ వేయడం జరుగుతుంది. అంతేకాకుండా, ప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో బస్సు డ్రైవర్లు ప్రజలను ఎలా రక్షించాలి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలనే అంశాలపై పోలీసు సిబ్బంది అవగాహన కల్పించారు. అదేవిధంగా, ప్రమాదాలను నివారించడం మాత్రమే కాకుండా, ప్రమాదం జరిగినప్పుడు లారీ, బస్సు, వ్యాన్ డ్రైవర్లు తాము మరియు ప్రయాణికులు సురక్షితంగా బయటపడే విధానం గురించి నిపుణుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వాహనం నడిపే ముందు మీ కుటుంబాన్ని గుర్తు చేసుకుని జాగ్రత్తగా డ్రైవ్ చేస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవు అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఒక డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగితే, ఆ కుటుంబాలు ఎదుర్కొనే బాధను ప్రతి డ్రైవర్ గుర్తు చేసుకుంటే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశమే ఉండదన్నారు.ప్రతి ఒక్కరూ వాహనం నడుపుతున్న సమయంలో సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి, అలా ధరించడం ద్వారా ప్రమాదం సంభవించినప్పుడు ఎయిర్‌బ్యాగ్‌లు సకాలంలో తెరుచుకుని ప్రాణాలను రక్షిస్తాయన్నారు. ఇదిలా ఉంటే, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే అతివేగం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడరాదని ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపి మీరే యమపురికి దారి వెతుక్కోవద్దని ఎస్పీ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల, విద్యార్థుల ప్రయాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించే వాహనదారుల పై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# అసంఘటిత రంగంలో కార్మికులకు జిల్లా, మండల న్యాయ సేవ అధికారి కమిటీలు

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి పథకాలలో భాగంగా అసంఘటిత రంగంలో కార్మికులకు న్యాయ సేవలు అందించడానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మండల న్యాయ సేవ అధికారి కమిటీలు పనిచేస్తున్నాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. ఒంగోలు పట్టణంలోని బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ అసంఘటిత రంగంలో కార్మికులకు నందు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఏ విధమైన న్యాయ సహాయం కావాలన్నా అర్హులైన వారి జిల్లా న్యాయ సేవలు సంప్రదించాలని, ఈ శ్రమ కార్డులు పొందేటందుకు ఏ విధమైన సహాయం కావాలన్నా, బాల కార్మికుల విషయంలోనూ తమ సంస్థను సంప్రదించవచ్చు అన్నారు జిల్లావ్యాప్తంగా అత్యధికంగా బాల్య వివాహాలు జరుగుతున్నాయని ఈ విషయంలో సమాజంలో ప్రతి ఒక్కరు తన బాధ్యతను తెలుసుకొని మసులుకోవాలని అన్నారు. అదే విధంగా బాధ్యత కలిగిన పౌరులుగా మెలగడం వలన వివాదాలకు దూరంగా ఉండాలని తెలిపారు. డిసెంబర్ 13వ తేదీ జరిగే జాతీయ లోక్యదాలకు నందు న్యాయస్థానాలలో పెండింగ్ లోని కేసులను కక్షిదారులు ఇరువురు సమన్వయంతో పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా నిర్వహించే ప్రిలోక్ అదాలత్ సిట్టింగ్లను సద్వినియోగపరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపూజీ కాంప్లెక్స్ యూనియన్ ప్రతినిధులు డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి వి రాఘవరావు కార్మిక శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్

**బి యస్ నారాయణరెడ్డి**

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, నవంబర్ 5)



ఓ పెద్దాయన ఎండకు ఎండుతూ మొన్న కురిసిన భారీ వర్షాలలో తడుస్తూ అడుక్కుంటూ చలికి వణుకుతూ బక్క సిక్కి నడవలేని స్థితిలో గిద్దలూరు రైల్వే స్టేషన్ ముందు బాగాన ఒక మూలన కూర్చొని ఇబ్బంది పడుతున్న వ్యక్తిని అటుగా వెళుతున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, సంఘసేవకులు బి యస్ నారాయణరెడ్డి, ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు వెళ్లి పలకరించగా ఆయన బాధ వర్ణనాతీతంగా ఉంది కన్నీరు మున్నీరుగా విలపించాడు. వాస్తవంగా ఆయన కష్టాన్ని దేవుడు తప్ప ఎవరమూ తీర్చలేని పరిస్థితి. ఎక్కడైనా వదిలి పెడితే బాగుండు అనిపించి ఆశ్రమాలలో ఉంటావా అని అడగగా లక్షణంగా ఉంటాను నాయన అన్నారు. వెంటనే వారి స్నేహితులు పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలో శ్రీ సాయి వృద్ధాశ్రమ సేవా కమిటీ ద్వారా ఎవరి పని వారు చేసుకునే విధంగా ఉండే వారికి పెద్ద ఆశ్రమం ఏర్పాటు చేసి ఉన్నారు. ఆత్కూరి లక్ష్మీ నరసింహమూర్తిని పలకరించి ఈ పెద్దాయన సమాచారాన్ని అందించగా తప్పకుండా మా ఆశ్రమానికి తీసుకురండి అని తెలిపారు. వెంటనే ఆయనను బుధవారం ఆశ్రమంలో చేర్పించడం జరిగింది. వివరాలలోకి వెళితే ఆయన పేరు నన్నూరి సుబ్బారావు చౌదరి వయస్సు 80 సంవత్సరాలు. కొండేపి తాలూకా ముప్పారం గ్రామం, ప్రకాశం జిల్లా, భార్య ఇద్దరు బిడ్డలు కొడుకు కరోనాలో చనిపోయారని తెలిపారు. వారికి దూరపు బంధువులు సంతనూతలపాడు మండలం కామేపల్లిలో ఉన్నారని తెలిపారు. మానవత్వంతో ఈయనను ఆదుకోవాలని గట్టి సంకల్పంతో రైతుబిడ్డగా ఉండి నిరాశ్రయులుగా మిగిలిన ఇలాంటి వ్యక్తికి సహాయపడటం మన కర్తవ్యం అని మానవత్వంతో ఆలోచించాల్సిన విషయమని తాను ఆయనకు నీడను కల్పిస్తే ఆయన జీవితం ధన్యజీవితంగా మలుచుకుంటాడని ఆశ్రమంలో చేర్పించడం జరిగింది. ఆశ్రమం చూసిన సుబ్బారావు చాలా సంతోషంగా ఆనందంతో తనకు ఒక మంచి గృహాన్ని చూపెట్టావు, మిమ్ములను దేవుడు మంచిగా చూస్తాడని ఆశీర్వదించారు. అలాగే ఆశ్రమం వారు, యజమానులు కూడా చాలా మంచి పని చేశారని నారాయణరెడ్డిని ఆశ్రమం వ్యవస్థాపకులు ఆత్కూరి నరసింహమూర్తి అభినందించారు. ఆశ్రమంలో చేర్చుకున్నందుకు ఆశ్రమం యాజమాన్యానికి అందరికీ కూడా బి ఎన్ నారాయణరెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రకృతి విపత్తుల వల్ల అనుకోకుండా జరిగే సంఘటనల ద్వారా అన్నీ కోల్పోయి నిరాశ్రయులుగా మిగిలిన వారు ఎవరైనా సరే 9441932390ను సంప్రదించాలన్నారు.

# శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రతిభ

## రాష్ట్రస్థాయి గుర్తింపు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 5)

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో పుట్టపర్తిలోని శ్రీ సత్య సాయి హయ్యర్ సెకండరీ స్కూల్లో ఆధ్యాత్మిక విభాగం, విద్యా విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఎగ్జిబిషన్ కార్యక్రమంలో బద్వేలు శ్రీ సత్యసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినులు రాష్ట్రస్థాయి ఎంపికలో చోటు దక్కించుకున్నారు. ఈ విజయంపై పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థినులకు ఆశీస్సులు అందజేశారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత, భగవాన్ దివ్య కృప ఫలితంగా ఈ గౌరవం లభించిందని పాఠశాల ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




# ఎల్ఐసి ఎఐఐ జోనల్ మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

ఈ నెల 8,9 తేదీలలో ఖమ్మంలో జరగనున్న ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎఒఐ) సౌత్ సెంట్రల్ జోన్ మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ నెల్లూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి బి వెంకట్రావు పిలుపునిచ్చారు. బుధవారం నాడు ఒంగోలు ఎల్ఐసి కార్యాలయంలో మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ "సేవ్ ఎల్ఐసి ప్రొటెక్ట్ ఏజెంట్స్" నినాదంతో ఏర్పడిన ఎల్ఐసి ఎఒఐ ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. కేంద్రం ప్రభుత్వం ప్రస్తుతం అవలంబిస్తున్న విధనాల కారణంగా ఒకవైపు ఏజెంట్లు మరోవైపు పాలసీ దారులు ఇద్దరూ నష్ట పోయే ప్రమాదం వచ్చిందన్నారు. ఈ పరిస్థితి అధిగమించే విధంగా కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకుని వచ్చేందుకు జోనల్ మహాసభలలో కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. కావున ఈ మహాసభ జయప్రదానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఎఒఐ ఒంగోలు బ్రాంచి నాయకులు కె వెంకటేశ్వర్లు, పి ఆంజనేయులు, సిహెచ్ అమర్‌నాథ్, బి సుబ్బారావు, ఎ రామాంజనేయులు, డి శ్రీనివాసరావు, బి అంజయ్య, వై వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఆక్రమించి దిక్కునోళ్లకు చెప్పుకోమంటున్నారు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

ఎంసీఏ భవన్‌లో బుధవారం ఉదయం జరిగిన పత్రికా సమావేశంలో "మాలల రాజ్యాధికార సాధన సమితి" వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు మాట్లాడుతూ కొత్తపట్నం మండలం పిన్ని బోయిన వారి పాలెం గ్రామం లో పిట్టా రాజా రెడ్డి గారి వ్యవసాయ భూమిని ఎన్ఎస్ఆర్ హేచరీస్ అధినేత ప్రభాకర్‌చౌదరి అక్రమంగా ఆక్రమించి పైపు లైన్ వేసి రసాయనాలు వదులుతు అడిగితే దిక్కున్నోళ్లకు చెప్పుకోమని బెదిరింపులు చేస్తున్నాడన్నారు. ఈ విషయంలో మండల జిల్లా అధికారులకు ఎన్ని సార్లు చెప్పుకొన్న ఫలితం లేకపోగా పోలీస్ వారు మీరు సెటిల్ చేసుకోవాలి కానీ ఇలా కేసులు పెట్టుకో కూడదు అని చెప్పారు. ఈ విషయాన్ని పీఎం గ్రీవెన్స్ లో పెట్టి ఎంక్వయిరీ కమిషన్ వేయించి హ్యాచరి మూసేయించే ల చూస్తాం అని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అనుమతి లేకుండా నిర్మించిన హెచరి మీద చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయవలసినదిగా భూమి యజమాని పిట్టా రాజారెడ్డి కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఎస్ఎస్ కోశాధికారి లింగంగుంట శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను ఎదుర్కోవడానికి కృషి చేసిన వారికి అభినందనలు

**కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 5)

మొంథా తుపాను ప్రభావం బాపట్ల జిల్లాలో చూపినప్పటికీ సమర్థంగా ఎదుర్కోవడానికి కృషి చేసిన వారందరికీ జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం బాపట్ల జిల్లాలో ఒక్క ప్రాణ నష్టం జరగకుండా పనిచేసిన వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వాతావరణ శాఖ నుంచి హెచ్చరిక రాగానే జిల్లా యంత్రాంగమంతా అప్రమత్తం అయ్యిందన్నారు. జాగ్రత్తగా ఉండాలని ఎప్పటికప్పుడు ఇచ్చిన సూచనలను జిల్లా ప్రజలంతా పాటించడం సంతోషదాయకమన్నారు. ముఖ్యంగా మొంథా తుపానును ఎదుర్కోవడంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# బండ్లమూడి గ్రామంలో ఫ్లాగ్ మార్చ్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు భద్రత, రక్షణపై భరోసా కల్పించడమే లక్ష్యంగా బండ్లమూడి గ్రామంలో జిల్లా పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. వదంతులు వ్యాప్తి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గ్రామంలో పరిస్థితి ప్రశాంతంగా ఉండి ప్రజలు తమ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఇటీవల చీమకుర్తి మండలం, బండ్లమూడి గ్రామంలో జరిగిన వ్యక్తిగత గొడవ నేపథ్యంలో గ్రామంలో శాంతి భద్రతలు పటిష్టం చేయడం కోసం ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు చీమకుర్తి సీఐ ఆధ్వర్యంలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ సిబ్బంది కవాతు (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, బస్ స్టాండ్, కాలనీలలో పోలీసులు కవాతు నిర్వహించి ప్రజల్లో నమ్మకం, భద్రతా భావం కలిగించారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంతమైన వాతావరణం నెలకొనేలా ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలకు భద్రత కల్పించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఏర్పాటు చేశారు.అంతే కాకుండా డ్రోన్ కెమెరాలతో ఆకాశమార్గాన నిరంతరం పహారా కాస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ వి.వి.రమణ కుమార్, చీమకుర్తి సీఐ దాసరి ప్రసాద్ మరియు పోలీస్ అధికారులు గ్రామ ప్రజలతో మాట్లాడి, ఎటువంటి వదంతులు నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అయ్యే తప్పుడు సమాచారం నమ్మకూడదని సూచించారు. ప్రజల్లో శాంతి, శాంతియుత వాతావరణం నెలకొనేలా అందరూ సహకరించాలని కోరారు. గొడవకు సంబంధించి ఇప్పటికే రెండు కేసులు నమోదు అయ్యి విచారణలో ఉన్నాయని, ఈ ఘటన రెండు కులాల మధ్య వివాదం కాదని, వ్యక్తుల మధ్య జరిగిన గొడవ మాత్రమేనని పోలీసులు తెలియచేసారు. తప్పుదారి పట్టించే వార్తలు లేదా కుల వివాదాలు రేకెత్తించే పోస్టులు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రస్తుతం గ్రామంలో పరిస్థితి పూర్తిగా సాధారణంగా ఉందని, పోలీస్ సిబ్బంది గస్తీ నిర్వహిస్తూ శాంతి భద్రతలను కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు.

## కార్తీక పౌర్ణమికి అధికారులు ఏర్పాట్లు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

కార్తీక పౌర్ణమి సందర్భంగా కొత్తపట్నం సముద్ర తీరంలో ప్రజలు పుణ్యస్నానాలు ఆచరించేందుకు అధికారులు చేసిన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ బుధవారం పరిశీలించారు. సముద్రస్నానాలకు వచ్చిన ప్రజలతోనూ ఆయన మాట్లాడారు. సంప్రదాయబద్ధంగా పుణ్యస్నానాలు ఆచరించాలని వారికి సూచించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు. వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. అధికారుల సూచనలు పాటిస్తూ సహకరించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల స్పెషల్ ఆఫీసర్ అయిన డిఆర్డిఏ పిడి నారాయణ, తహసిల్దార్ శాంతి, మెరైన్ పోలీసులు, ఇతర అధికారులు ఉన్నారు.

## ఈ క్రాప్‌లో నమోదైన పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలన అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పలు సూచనలు




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 5)

ఈ క్రాప్‌లో నమోదైన పంటను బుధవారం కంకటపాలెం గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూపర్ చెక్ చేశారు. ఈ సందర్భంగా సర్వే నెంబర్ 2 లో ఈ క్రాప్ 5.9 వర్షన్, ఈ పంట యాప్ లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసిన మన్నెం నిమ్మి కి చెందిన 3 ఎకరాల 19 సెంట్ల పొలంలో వేసిన వరి పైరును ఆయన పరిశీలించారు. మన్నెం నిమ్మికి ఆయన ఫోన్ చేసి పంట వివరాలను తెలుసుకున్నారు. గ్రామంలో ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ గ్రామ సర్పంచ్ కి తెలిపారు. గ్రామంలో ఎవరు కూడా ఆరుబయట మలవిసర్జన చేయకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. గ్రామంలో రెండు డొంకల్లో రోడ్డు ఏర్పాటు చేయాలని సర్పంచ్ జిల్లా కలెక్టర్ ను కోరగా, గ్రామంలో ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటే, రోడ్ల నిర్మాణం చేపడతామని ఆయన వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల వ్యవసాయ అధికారి శారద, కంకటపాలెం సర్పంచ్ మద్దిరాల వందనం, వీఆర్ఓ సుధారాణి, విఏఏ షబీనా, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి కృష్ణా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో క్యాజువాలిటీ విభాగం ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 5)

కనిగిరి పట్టణంలో డాక్టర్ పెరుగు మురళి కృష్ణా యాదవ్ ఆహ్వానం మేరకు నూతనంగా ప్రారంభించిన శ్రీ సాయి కృష్ణా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు క్యాజువాలిటీ విభాగాన్ని ఆంధ్రప్రదేశ్ వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, తురకపల్లి సర్పంచ్ మారంరెడ్డి రవీంద్రరెడ్డి, యేరువారిపల్లి మాజీ ఎంపీటీసీ, కనిగిరి మండల నాయకులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను వలన నష్టపోయిన రైతులు, రైతు కూలీలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

మొంథా తుఫాను వలన నష్టపోయిన రైతులు, రైతు కూలీలను ప్రభుత్వము తక్షణమే ఆదుకోవాలని ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ, ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మొంథా తుఫాను వలన పంటలు, ఆస్తులు రైతులు నష్టపోయారని .వాగులు, వంకలు పొంగి పంటపొలాలు దెబ్బతిన్నాయి. ఈ తుఫాన్ కారణంగా 25 జిల్లాల్లో తీవ్ర నష్టాన్ని కల్పించింది. ఈ తుఫాన్ వలన రాష్ట్రంలో 16 లక్షల ఎకరాల్లో పంట తీవ్రంగా దెబ్బతిన్నది. దీనిలో ఒక్క వరి పంటే 11 లక్షల ఎకరాలు దెబ్బతిన్నది. ఐదు లక్షల ఎకరాల్లో బొప్పాయి, మినుము, పత్తి, అరటి, తదితర పంటలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం ఇంతవరకు క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా ప్రకటనలకే పరిమితం అయింది. రైతాంగాన్ని నిర్లక్ష్యంగా గాలికి వదిలేసింది. నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వకపోగా 33% పైగా పంట నష్టపోతేనే పంట నష్టంగా గుర్తిస్తామని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. ఇది రైతాంగానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది. ఎకరాకి 25 వేల నుండి 30 వేల వరకు వరి కి ఖర్చు పెట్టారు. పొట్ట మీద ఉన్న దశలో ఈ తుఫాను రావడంతో వెన్ను బలిష్టంగా ఏర్పడక తాలూ గింజలు రావడానికి అవకాశంకల్పించింది. ప్రభుత్వం ఇవ్వాల్సిన రైతు భరోసా రూ.40 వేలు ఇవ్వకుండా 5000తో సరిపెట్టింది. రాష్ట్రంలో ఒక్క రైతు కైనా ఇంతవరకు ఇన్పుట్ సబ్సిడీ ఒక్క పైసా ఇవ్వలేదు. వ్యవసాయ శాఖ అధికారులను తక్షణమే గ్రామీణ ప్రాంతాలు పంపించి ఎనిమరేషన్ చేసి నష్టపోయిన రైతాంగానికి తగిన నష్టపరిహారం అందించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేస్తుంది. ఒక వైపు యూరియా రూ.260లు ఉండాల్సిన బస్తా 500 చేశారు. రెండో వైపు 75 కేజీల బస్తాకు మద్దతు ధర ప్రకారం రూ.1750 రావాల్సి ఉండగా రూ.1,350లకే కొనుగోలు చేస్తున్నారు. ఈ స్థితిలో రైతాంగం అప్పులు పాలై తీవ్రంగా నష్టపోతున్నారు. గతంలో ఉన్న ఈ క్రాప్, పంటల భీమా పథకాన్ని ఎత్తివేశారు. అనేకమంది దళిత వెలుగుబడిన కులాల రైతాంగం పొలాలు కౌలుకు తీసుకొని పొగాకు నరులు పెట్టుకొని తీవ్రంగా నష్టపోయారు. అందుకే ప్రభుత్వం తక్షణమే క్షేత్రస్థాయికి వ్యవసాయ అధికారులు వెళ్లి పరిశీలన చేసి ఎకరాకు 25 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని సిపిఐ, ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి బి పద్మ, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు జాలన్న, కార్మిక నాయకుడు సి తిరుమలరావు, జిల్లా అధ్యక్షులు వి రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు






(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 5)

ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ 4వ రోజు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురం యొక్క ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంప్ 4వ రోజు సందర్భంగా “రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం” దేవరాజుగట్టు హైస్కూల్‌లో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ విద్యార్థులకు రహదారి భద్రత, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లు, సామాజిక బాధ్యత గురించి అవగాహన కల్పించబడింది. కార్యక్రమంలో ట్రాఫిక్ సిగ్నల్స్ , స్పీడ్ లిమిట్స్ యొక్క ప్రాముఖ్యత హెల్మెట్లు, సీట్ బెల్టు ధరించడం యొక్క అవసరం డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకం వల్ల కలిగే ప్రమాదాలు డ్రైవింగ్ లైసెన్స్ పొందే విధానం వాహన సంరక్షణ మరియు నిర్వహణ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులతో చర్చిస్తూ, రహదారి భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని వివరించారు. విద్యార్థులు కూడా చురుకుగా పాల్గొని, భవిష్యత్తులో భద్రతా రాయబారులుగా నిలవాలని సంకల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి కృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించి, మంచి పౌరులుగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, బోధకులు, వాలంటీర్లు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు అందరికీ అభినందనలు తెలిపారు.

## శివాలయాల్లో ప్రత్యేక పూజలు దర్శనాలతో కిటకిటలాడుతున్న భక్తులు





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 5)

కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని శివాలయాలు అంగరంగ వైభవంగా మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో, శోభాయమయంగా దర్శనమిచ్చాయి. ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేకపూజలు, భక్తుల దర్శనాలతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ఆలయాలు అంగరంగ వైభవంగా శోభాయమయంగా ప్రకాశిస్తున్నాయి. భక్తులు ఉపవాసాలతో తెల్లవారుజాము నుండి బారులు తీరి వారి భక్తిని చాటుకున్నారు. మండల కేంద్రమైన తర్లుపాడులో వెలసిన స్థానిక శ్రీ నీలకంటేశ్వరస్వామి ఆలయంలో జ్వాల దర్శనం కనులు విందుగా జరిగింది. కేతగుడిపి గ్రామంలో వెలసిన శ్రీ గంగాభవాని సమేత కేదారేశ్వరస్వామి ఆలయాలలో కార్తీక పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలను శాస్త్రయుక్తంగా వేదపండితులు, అర్చకు లైన ఆర్ఎస్ శర్మ, రాఘవశర్మ, రామశర్మ దంపతులతో స్వామి వారికి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక దీపాలు వెలిగించి వారి భక్తిని చాటుకున్నారు. కేతగుడిపి, తర్లుపాడు గ్రామాల్లో వెలసిన ఆలయాలకు మండల పరిసర ప్రాంతాల నుండి మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## కలెక్టర్‌ను కలిసిన ప్రభుత్వ న్యాయవాదిగా జి శ్రీకాంత్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

ఒంగోలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జెస్ కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన జి శ్రీకాంత్ బుధవారం ప్రకాశం భవనంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వం తరపున సివిల్ కేసులకు ఆయన కోర్టులో ప్రాతినిధ్యం వహిస్తారు. ఆయన మూడేళ్ల పాటు లేదా సర్వీస్ నుంచి ప్రభుత్వం తొలగించే వరకు (ఏది ముందుగా జరిగినా) ప్రభుత్వ న్యాయవాదిగా కొనసాగుతారు.

# వైయస్ జగన్మోహన్‌రెడ్డి తుఫాను బాధితులను పరామర్శల పేరుతో రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకో యాగంటి మల్లికార్జునరావు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 5)

మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు బుధవారంరోజు న తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమం పట్టించుకోకుండా, పకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులు కూడా సహాయ సహకారాలు అందించుకుండా, ఈరోజు తుఫాను రైతుల పరామర్శ పేరుతో నాటకానికి తెరలేపారు. బుధవారం వైయస్ జగన్ కృష్ణా జిల్లాలో తుఫాను ప్రాంతంలో పర్యటించి రైతులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందని చెప్పి, రైతులకు ఎలాంటి సహాయం సహకారాలు అందించలేదని చెప్పి, అధికారులు ఎవరూ రైతులకు పరామర్శించడానికి రాలేదని చెప్పి, బురద చల్లే కార్యక్రమం మొదలుపెట్టాడు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తుఫాను వచ్చిపోయి పది రోజులు అయిపోయింది, పరామర్శల పేరిట రైతులను రెచ్చగొట్టడానికి వచ్చేవే గాని, నిజంగానే నీకు చిత్తశుద్ధి ఉంటే, రైతులకు సహాయం చేసే ఆలోచన ఉంటే, నష్టపోయిన రైతులకు నీవు గాని, నీ పార్టీ తరపున గాని ఏమైనా ఆర్థిక సహాయం ప్రకటించగలిగావా, తుఫాను రావడానికి మూడు రోజులు ముందుగానే నారా లోకేష్ ఆర్టిజిఎస్ కేంద్రంలో కూర్చుని, నిరంతరం తుఫాను యొక్క మూమెంట్ను గమనిస్తూ, సంబంధిత అధికారులను, నాయకులను తుఫాను సహాయ చర్యలు తీసుకొనుటకు సమయత్వం చేశారు. ముందుగా చర్యలు తీసుకోవడం వల్లే ఆస్తి నష్టం ప్రాణం నష్టం ఎక్కువగా జరగకుండా గట్టి చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ క్రెడిట్ అంతా కూటమి ప్రభుత్వ అధికారులకు దక్కుతుంది. తుఫాను ప్రభావిత ముంపు ప్రాంతాలలో ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించి ఆహారము, వైద్య సేవలు అందించి వారికి నిత్యవసరాలు, రూ.3 వేలు ఆర్థిక సాయం అందించినది కూటమి ప్రభుత్వమే కదా, తుఫాను లాంటి ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు మీరు ఎంతగా ప్రజలను ఆదుకున్నారో గుర్తులేదా, మీ ప్రభుత్వం ఎంతగా ఆదుకున్నదో



ప్రజల ముందు చర్చించుకుందాం. మా నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ప్రజలను ఏ విధంగా ఆదుకున్నది నీకు తెలియదా, నీవు ముఖ్యమంత్రిగా ఉన్న ఐదు సంవత్సరాలలో మీ ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో ఏమి అభివృద్ధి చేసిందో ప్రజలకు తెలియదా, కూటమి ప్రభుత్వం ఈ 16 నెలల కాలంలో ఏం చేసిందో అసెంబ్లీ సమావేశం సాక్షిగా మా ఎమ్మెల్యేలందరి సమక్షంలో రైతుల సమస్యలపై మాట్లాడగలరా, కేవలం రాజకీయ లబ్ధి కోసం చిరునవ్వులతో పరామర్శిస్తావా, రాజకీయాల లబ్ధి కోసం పర్యటించావే తప్ప, రైతులను ఆదుకోవడం ఏమీ లేదు. ఆర్థికంగా కూడా నీవు నీ పార్టీ వారు కూడా ఆదుకోలేకపోయారు. నీవు రైతులను సక్రమంగా ఆదుకొని ఉంటే 151 సీట్లనుండి, 11 సీట్లకి ఎందుకు పడిపోయావో తెలుసుగా నీ పరిపాలన సక్రమంగా ఉంటే, కానీ ఈరోజు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో తుఫాను ప్రాంతాలలో నష్టపోయిన వారందరి వివరాలు సేకరించి వారందరినీ ఆదుకోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం కూటమీ ప్రభుత్వం కలిసి, రైతులకు పూర్తిగా నష్టపరిహారం, మరియు రైతులకు వ్యవసాయం ఆధారంతో పాటు, పాడి పరిశ్రమలు కూడా అవసరమని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గోశాలలు గాని, 80% సబ్సిడీతో గ్రామాలలో రుణాలు ఇచ్చి సాయం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది. అన్నదాత సుఖీభవ రూ.20,000 రూపాయలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిది, నీవు రూ.13,000 మాత్రమే ఇచ్చావు, నీ వాలంటీర్ల ద్వారా వందమంది రైతులకు మాత్రమే మందు కట్టలు ఇచ్చావు. కూటమి ప్రభుత్వం మందు కట్టలు సొసైటీల ద్వారా, రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రతి ఒక్క రైతుకి చేరవేర్చటం నీకు కనిపించలేదా అని అన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలలో సుమారుగా 1.58 వేల హెక్టార్ల పంట నష్టం, రూ.3 లక్షల 11 వేల మందికి నష్టం జరిగింది, ఈ నష్టం పూర్తిగా వరి పంట, మిర్చి, కంది పంటలకు ఎక్కువ నష్టం జరగడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో, రాష్ట్ర ప్రభుత్వం నష్టపరహారాన్ని త్వరలోనే చెల్లించునుంది. వైయస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు రైతు పండించే పంటలను, వైఎస్ జగన్ కొనుగోలు చేసి నెల తరబడి డబ్బులు ఇవ్వలేదు. చివరలో కూడా ఇవ్వలేదు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇవ్వటం జరిగింది. మార్కెట్ నిధులు, రైతులకు రేట్లు బ్యాలెన్స్ చేయడం కోసం మీరు ఐదు సంవత్సరాలు కాలంలో 700 కోట్లు ఇచ్చారు. అదే కూటమి ప్రభుత్వం 16 నెలల కాలంలోనే 1000 కోట్లతో రైతులను ఆదుకోవడం కోసం గిట్టుబాటు ధరను కల్పించి, మామిడి రైతును, టమాటా రైతును, ఉల్లిగడ్డ రైతులను ఆదుకొని, 1000 కోట్ల రూపాయలతో రైతులను ఆదుకున్న ఘనత కూటమి ప్రభుత్వానిది,రైతుకు అండగా ఉండేది కూటమి ప్రభుత్వం మాత్రమే. రైతు వ్యతిరేకి వైయస్ జగన్ ఇప్పుడైనా కూటమి ప్రభుత్వం మీద బురదచల్లే ప్రయత్నం మానేసి, రైతులను ఎలా ఆదుకోవాలో తెలుసుకో, చంద్రబాబుకు సలహాలు ఇచ్చే స్థాయి నీది కాదు, కూటమి ప్రభుత్వానికి పెద్దపీట వేసి హార్టికల్చర్, సెమి కల్చర్, డెవలప్ చేయడం కోసం 2014- 2019 దాకా డ్రిప్ ఇరిగేషన్, రైతులకు ట్రాక్టర్లు ఇచ్చిన ఘనత టిడిపి ప్రభుత్వమేనని తెలుసుకోగలరనీ అన్నారు. ఈ కార్యక్రమంలో తిక్క కొండలు, ప్రసాదు, బిజెపి ఈశ్వరయ్య, శ్యామరాజపురం సర్పంచ్ తాటి రామారావు, సాధారల నరసయ్య దేవరశెట్టి బ్రహ్మం, స్వామి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివాలయం వద్ద ఎస్ఐ నరసింహారావు ముందస్తు చర్యలు

### పటిష్ఠ బందోబస్తుతో చిన్న కంభం శివాలయం కళకళ





(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 5)

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని, ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కంభం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న కంబం శివాలయం వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. కంభం ఎస్పై నరసింహారావు స్వయంగా ఆలయం వద్ద పర్యవేక్షించి, బందోబస్తు చర్యలను పర్యవేక్షించారు. ఆలయ పరిసరాల్లో భక్తులు రద్దీకి గురికాకుండా క్యూలైన్ల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలకు ప్రత్యేక రక్షణ కల్పించారు. ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట చర్యలు తీసుకున్నామని, భక్తులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ పటిష్ట బందోబస్తుతో భక్తులు ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా పూజలు నిర్వహించు కోవాలని తెలిపారు.

## భక్తులతో పోటెత్తిన సంగమేశ్వరం





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, నవంబర్ 5)



మండలంలోని చెన్నిపాడు గ్రామ శివారులోని ఈ సంగమేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం నుంచి పాలేటి గంగలో స్నానం చేసి, స్వామివారి దర్శనం చేసుకున్నారు. ముందుగా ఆలయంలో దీపాలు వెలిగించి పూజలు అభిషేకాలు చేశారు. అనంతరం దీపాలు నదిలో వదిలారు. భక్తుల కోసం అన్నదానం చేపట్టారు.

## చిత్రలేఖనంలో మొదటి బహుమతి పొందిన పఠాన్ రుబియా



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 5)

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో భాగంగా చిత్రలేఖనంలో కంభం పట్టణానికి చెందిన ప్రముఖ అంతర్జాతీయ, జాతీయ మరియు పలు అవార్డులు పొందిన పఠాన్ ఖాసిం కూతురు పఠాన్ రుబియా ప్రథమ స్థానంలో బహుమతిని సాధించింది. అదేవిధంగా ఇందులో భాగంగా రెండవ బహుమతి గర్రె దీపిక మూడవ బహుమతి సి ఉషా సాహితీ సాధించారు. విద్యార్థినులకు ఈ అవార్డులను బుధవారం అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయినులు, పలువురు స్థానిక ప్రజలు, ప్రముఖులు పఠాన్ రుబియాను అభినందించారు. గెలుపొయిందిన విద్యార్థినులకు బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమూల్య చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కేశవ, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణమోహన్, కోటిరెడ్డి, పీడీ జయమ్మ, సుబ్బలక్ష్మి, శివనాగ మోహిని, ఎస్తేరు రాణి, తదితరులు పాల్గొన్నారు.

## భైరవకోనను దర్శించుకున్న చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 5)



కార్తీక పౌర్ణమి సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలోని సీఎస్‌పురంలో భైరవకోనలో కొలువైన శ్రీ కాలభైరవ స్వామిని ఆంధ్రప్రదేశ్ వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి బుధవారం దర్శించుకున్నారు. శివయ్యకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రెడ్డి సత్రంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాల కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించడంతో పాటు అన్నదాన కార్యక్రమానికి రూ.50,000 విరాళం అందజేశారు. కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ, సీఎస్‌పురం వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు పాలకొల్లు మల్లికార్జున్‌రెడ్డి, సర్పంచ్ ముత్యాల నారాయణరెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాప్, సిద్దు వెంకట్‌రెడ్డి, శివారెడ్డి, కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, ఆది నారాయణరెడ్డి, తురకపల్లి సర్పంచ్ మారంరెడ్డి రవీంద్రరెడ్డి, కనిగిరి మండలం యేరువారిపల్లి మాజీ ఎంపీటీసీ, కనిగిరి మండల వైసీపీ నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, నాగమణి, భారతి, షకీల, ఆవుల కృష్ణారెడ్డి, శ్రీహరిరెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టెతస్ స్కోప్‌లు అందజేత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి టి వెంకటేశ్వర్లుకి ఇంజనీర్ అశోక్ కుమార్ టెక్షాస్ వారి సహకారంతో కరువది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న 12 మంది లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌కి స్టెతస్ స్కోప్‌లను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారికి బుధవారం అందజేసారు. స్టెతస్కోప్‌లను విలేజ్ హెల్త్ క్లినిక్‌లో వైద్య సేవలకు ఉపయోగించాలని తెలిపారు. స్పాన్సర్ చేసిన అశోక్ కుమార్ చౌదరికి హెల్త్ డిపార్ట్మెంట్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం సువర్ణరాజు, సుందర్, బెల్లం నరసింహారావు, 104 సర్వీస్ జిల్లా మేనేజర్ ఎస్‌కే జిలాని పాల్గొన్నారు.

## పరమేశ్వరుని ఆశీస్సులతో జిల్లాలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

పరమేశ్వరుని ఆశీస్సులతో జిల్లాలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆకాంక్షించారు. కార్తీక పౌర్ణమి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని కేశవ స్వామి పేటలోని శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానంలో దామచర్ల జనార్ధన్ వారి సతీమణి నాగసత్యలత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులను దేవస్థానం ఈవో రావేళ్ల శివశంకర్, చైర్మన్ తూము సుబ్బారావు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని దామచర్ల జనార్ధన్ దంపతులు కార్తీక జ్యోతులు వెలిగించారు. పూజా కార్యక్రమం అనంతరం అర్చక స్వాములు వేద ఆశీర్వచనం అందజేసి స్వామివారి శేష వస్త్రంతో దామచర్ల దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, టిడిపి నగర అధ్యక్షుడు బండారు మదన్, గుంటూరు రాంబాబు, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, పాలపర్తి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.





# చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావుకు ఘన సత్కారం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 5)

అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకటకృష్ణ రావు ను మంగళవారం నాడు పొదిలి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు జన విజ్ఞాన వేదిక నాయకులు ఘనంగా సత్కరించారు. మంగళవారం నాడు పొదిలి డివిజన్ లోని పొదిలి కొనకనమిట్ల మర్రిపూడి దర్శి కురిచేడు దొనకొండ మండలాల నుండి చెకుముకి ప్రతిభ పరీక్షకు హాజరైన 200 మంది విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు వెంకట కృష్ణారావును ఘనంగా సత్కరించి అభినందించారు. తదుపరి చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ ఆరు మండలం నుండి హాజరైన ప్రతిభావంతులైన ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులకు ఉచిత భోజన వసతి కల్పించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు నా వంతు సహాయ సహకారం అందించగలనని తెలియజేశారు. తదుపరి ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక సహ అధ్యక్షులు దాసరి గురుస్వామి కార్యదర్శి బూదాల దేవప్రసాద్ మాట్లాడుతూ వెంకటకృష్ణరావు సేవలు అభినందనీయమని భవిష్యత్తులో ఇలాంటి మంచి కార్యక్రమాలు కొనసాగించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పరమ పుణ్యం...పవిత్ర కార్తిక మాసం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

పరమ పుణ్యం...పవిత్ర కార్తిక మాసం...అనంత పుణ్య ఫలం కార్తీక దీపారాధన... కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తపట్నం సముద్ర తీరానికి భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్త జన సంద్రోహంతో తీరప్రాంతం కార్తీక శోభను సంతరించుకుంది. తెల్లవారుజామునే నుంచే భక్తులు గంగమ్మ ఒడ్డున పుణ్య స్థానాలు ఆచరించారు. సముద్ర తీరంలో సైకత శివలింగాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు.ఒక వైపు మాల దీక్ష దారులతో తీరప్రాంతం ఆధ్యాత్మిక శివను సంతరించుకోగా మరో వైపు కార్తిక దీపాల వెలుగులో తీర ప్రాంతం శోభాయమానంగా వెలుగొందింది. సముద్ర స్నానాలకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు తీర ప్రాంతం వద్ద వైద్య, మున్సిపల్, మెరైన్, పోలీస్ శాఖల సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్ తన బృందంతో బందోబస్తు నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ పరిశీలించారు. సముద్ర తీర ప్రాంతాన్ని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ పరిశీలించారు.

# శ్రీగిరిలో శాస్త్రోక్తంగా అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం

## శోభాయమానంగా కార్తీక దీపోత్సవం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాస ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా బుధవారం ఉదయం వైఖానస ఆగమ పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో శ్రీవారికి అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం శ్రీగిరి ఆలయంలో కార్తీక దీపోత్సవాన్ని శోభాయమానంగా నిర్వహించారు. దీప కాంతులు పరమాత్ముని చిరు నగవు రేఖల కాంతులను తలపించాయి, శ్రీవారి శంఖు చక్రాలతోపాటు తిరునామాన్ని కూడా భక్తులు ప్రమిదలతో ఏర్పరచారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి, ఆలూరు జై శంకర్ , ఆలయ అర్చకులు వేద పండితులు, సిబ్బంది, తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.









# స్త్రీశక్తి పథకం అన్ని బస్సులకు వర్తింపజేయాలి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 5)

స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం కేవలం డెబ్బై నాలుగు శాతం సర్వీసులకు మాత్రమే పరిమితం చేయడం వలన ప్రయాణికుల రద్దీ పెరిగి ప్రయాణం నరకప్రాయంగా మారిందని 139బిసి కులాల జెఎసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు తెలిపారు. 74 శాతం సర్వీసు లకు మాత్రమే అవకాశం ఇవ్వడంతో సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కవలసి వస్తుంది. ఇలా ఎక్కడం వలన తొక్కిసలాట జరిగి పసిపిల్లలతో పాటు మహిళలు మరణించే అవకాశం ఉంది. తెలంగాణ లోని చేవెళ్ళలో జరిగినట్లు మార్గంలో బస్సుకు ఎదైనా ఊహించని ప్రమాదం జరిగితే గాయపడే ప్రయాణికుల సంఖ్యతో పాటు మరణించే ప్రయాణికుల సంఖ్య పెరుగుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే స్త్రీశక్తి పథకం వందశాతం బస్సులకు వర్తింపజేయడంతో పాటు బస్సుల సంఖ్య పెంచి ప్రయాణికుల రద్దీని తగ్గించాలని, ప్రమాదాలకు కారణం అవుతున్న రోడ్లపై ఉన్న గుంతలను తక్షణమే పూడ్చి మహిళల ప్రాణాలు గాలిలో కలసిపోకుండా కాపాడాలి అని సూచించారు. లేకుంటే జరిగే ప్రతి బస్సు ప్రమాదానికి కూటమి ప్రభుత్వమే బాద్యత వహించవల్సి ఉంటుందని హెచ్చరించారు.

# ప్రమాదాల నివారణే లక్ష్యం

## స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఎస్ఐ నరసింహారావు





(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 5)

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, కంభం పోలీస్ స్టేషన్ ఎస్సై నరసింహారావు కంభం పట్టణ సమీపంలోని అమరావతి-అనంతపురం జాతీయ రహదారిపై ప్రత్యేక వాహన తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా, ముఖ్యంగా భారీ వాహనాలు, లారీలు, స్కూల్ బస్సులు ట్రాక్టర్లు తదితర వాహనాలను నిశితంగా పరిశీలించారు. రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చేపట్టిన ఈ తనిఖీల్లో వాహన ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఓవర్‌లోడ్ సమస్యలు, అధిక వేగం, ఫిట్‌నెస్ లేని వాహనాలు వంటి అంశాల పై ఎస్ఐ ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలను పాటించని, అధిక వేగంతో ప్రయాణిస్తున్న మరియు సరైన ధ్రువపత్రాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు.

**ఎస్ఐ నరసింహారావు హెచ్చరిక :** ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ మితిమీరిన వేగంతో ఓవర్‌లోడ్‌తో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజల భద్రత కోసం ఎస్పీ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టామని భవిష్యత్తులో కూడా ఈ డ్రైవ్‌లు కొనసాగుతాయని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రమాద రహిత సమాజానికి సహకరించాలి కోరారు.

# బండ్లమూడి మాదిగ పల్లె పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## దళిత నాయకులు వైదన బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 5)

చీమకుర్తి మండలం బండ్లమూడి మాదిగ పల్లి పై దాడి చేసి శ్రీనివాస్‌రెడ్డి ని వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని ఎర్రగొండపాలెం దళిత యువ నాయకులు వైదన బాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువైందని నేడు మాదిగ పల్లె కర్రలతో కత్తులతో దాడి జరిగిందని ఇది ఎంత మాత్రం సహించరానిదని శ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డి ఇతర పెత్తందారులు చెందిన గొర్రెలు ధ్వంసం చేస్తే దాని పై మాదిగ పల్లె చెందిన వారు ఫిర్యాదు చేయగా సిఐ కానిస్టేబుల్ ను పంపించి ఎంక్వయిరీ చేస్తుండగా కానిస్టేబుల్ సమక్షంలోనే మాదిగ పల్లె పై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని దీనిని సుమోటోగా స్వీకరించి వెంటనే వారిని అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నమోదుచేయాలని స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న దేశంలో ఇటువంటి అల్లర్లు ఏదో ఒక మూలన జరుగుతున్నాయని మేధావులు కులం ఎక్కడుంది స్వతంత్ర భారతదేశంలో కులం లేదంటూ పెద్దపెద్ద సూక్తులు చెబుతున్నా మేధావులకు ఇది కనువిప్పు కావాలని దాడి చేసిన వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాచీటి ప్రసాద్ సిపిఎం పార్టీ నాయకులు తిరుపతయ్య, రాజారత్నం, సింగా ప్రసాద్ వెంకటయ్య, అబ్రహం, నాసర్ బాబు, ఆదిమూలపు, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# చీమకుర్తి హరిహర క్షేత్రంలో వైభవంగా శివ జ్వాల తోరణ వేడుకలు



జ్వాల తోరణ పూజలు చేసిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా కుటుంబ సభ్యులు

జ్వాల తోరణం కార్యక్రమంలో పెద్ద ఎత్తున హాజరైన భక్తులు

శివ నామ స్మరణ తో కైలాశాన్ని తలపించిన శ్రీ హరిహర క్షేత్రం

కార్తీక పూర్ణమి దీపాలు వెలిగించిన మహిళా భక్తులు







**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, నవంబర్ 5)**

కార్తీక పూర్ణమి సందర్భంగా బుధవారం రాత్రి హరిహర క్షేత్రంలో జ్వాల తోరణ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా కుటుంబ సభ్యులు, సకల దీక్షా స్వాములు, మహిళలు జ్వాల తోరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని శ్రీ పార్వతి సమేత నగరేశ్వర స్వామి వారి దర్శనాలు చేసుకుని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. కార్తీక పూర్ణమి సందర్భంగా మహిళలు క్షేత్రంలో దీపాలు వెలిగించారు. దీప కాంతులతో శ్రీ హరిహర క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శివ నామ స్మరణ భక్రులు స్వామీ వారి దర్శనం కోసం బారులు తీరారు. శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పెద్ద బాబు, శిద్దా సుధాకర్, శిద్దా సాయిబాబు, శిద్దా సురేష్ ఆలయంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు, శ్రీ పార్వతి సమేత నగరేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రంలో స్వామి వారికి వేద పండితులు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో చండిహోమం, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు విశేషంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, మారేడు దళార్చన, విశేష పూల అలంకారాలతో నగరేశ్వర స్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. కార్తీకపూర్ణమి పునస్కరించుకొని ఆలయానికి విచ్చేసిన భక్తులకు, సర్వదీక్ష స్వాములకు శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు, సకల దీక్ష స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలసి మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని, కోటి దీపాలు వెలిగించారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యశర్మ, హరికృష్ణ శర్మ, హరి కుమారా చార్యులు, కృష్ణశర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

# కరేడు, ఉలవపాడులో పొలం పిలుస్తోంది





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 5)**

మండలంలోని కరేడు 1, ఉలవపాడు 3 ఆర్ఎస్‌కే పరిధిలో బుధవారం మండల వ్యవసాయ అధికారి డి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా కరేడు గ్రామంలోని వరి నారుమడులను పరిశీలించడం జరిగింది, నారుమడులు తయారుచేసుకొనే రైతులు ఆరోగ్యకరమైన నారు పొందాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముందుగా విత్తనం అధిక జన్యు స్వచ్ఛత కలిగి, నాణ్యమైన, కల్తీ లేని, తెగులుసోకని విధంగా ఉండి, మొలక శాతం 80 శాతం తగ్గకుండా ఉండే విధంగా మొలక కట్టి పరీక్షించుకోవాలని, పరీక్షించిన విత్తనాలను 1కిలో వరి విత్తనాలను లీటర్ నీటికి 2 గ్రాముల కార్బాండిజం లేదా ట్రైసైక్లోజోల్ ద్రావణం లో విత్తనశుద్ధి చేసుకోవాలని , అదేవిధంగా 5 సెంట్ల నారుమడికి 1టన్ను బాగా కుళ్ళిన పశువుల ఎరువు వెయ్యాలని, వాటితో పాటు 2 కిలోల నత్రజని 1, భాస్వరం 1, 1 కేజీ పొటాష్ అందించే ఎరువులను ఆఖరి దుక్కిలో వేసి తగిన మెళుకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు కిషోర్, సాజిద్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# తర్లుపాడు మండల డిప్యూటీ ఎంపీడీవోగా రాఘవరావు



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 5)**

తర్లుపాడు మండల డిప్యూటీ అభివృద్ధి అధికారిగా గొట్టిపాట రాఘవరావు బుధవారం విధుల్లో చేరారు. ఈయన గిద్దలూరు మండలంలో కిష్టంశెట్టిపల్లి గ్రామపంచాయతీలో గ్రేడ్ వన్ పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తూ పదోన్నతి పై మండల ఉప అభివృద్ధి అధికారిగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మండల స్థాయి గ్రామాలలో ఉన్న ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు శక్తి వంచన లేకుండా అంకితభావంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ తోటి సహ ఉద్యోగుల సహకారంతో సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

# బి చర్లపల్లి గ్రామ సచివాలయాన్ని డిప్యూటీ ఎంపీడీవో వి శ్రీనివాస్ తనిఖీ




**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 5)**

మండలంలోని బి చెర్లోపల్లి గ్రామ సచివాలయాన్ని డిప్యూటీ ఎంపీడీవో వి శ్రీనివాస్ బుధవారం తనిఖీ చేశారు. శానిటేషన్, ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డుని, క్లాప్ మిత్ర జీతాలు, మైకుబండ్లకి పెట్టి అవగాహన చెత్త విషయంలో జరుగుతున్నదా లేదా, అటెండెన్స్ ముఖ్యంగా ప్రతి ఒక్క ఉద్యోగి ప్రతి రోజు ఒక టాస్క్ ఫిక్స్ చేసుకొని కలెక్టర్, డిపిఓ ఆదేశించిన ప్రకారం ఇంటి పన్ను వసూలు కార్యక్రమం చాలా ముఖ్యమైనదిగా భావించి వెంటనే ప్రతిరోజు ప్రతి ఒక్కరు 20 ఇళ్లకు తగ్గకుండా పన్నులు వసూలు చేయాలని జిఎస్డబ్ల్యూఎస్ సిబ్బందిని యావత్తు పంచాయతీ అభివృద్ధి అధికారి అయిన డిడిఓ వినియోగించుకోవాలని ఆదేశించారు. ప్రతి రోజు ఇంటి పన్ను పై తాను పంచాయతీ కార్యదర్శులతో సాయంత్రం లేదా ఉదయం రివ్యూ చేస్తానని తెలియజేశారు. గ్రామ పంచాయతీకి సంబంధించి యావత్ రిజిస్టర్ల నిర్వహణ అడిగి తెలుసుకున్నారు. మరొకసారి పూర్తిస్థాయి సమయం ప్రతి పంచాయతీకి కేటాయించి ముందుగా నోటీసు ద్వారా తెలిపి అందరి సిబ్బందితో కూడా వారి వారి విధులు చర్చించి రికార్డు, తనిఖీ చేస్తానని, సమాచార హక్కు చట్టం బోర్డు తప్పక సచివాలయంలో ఉండాలని ఆదేశించారు.

# మండల స్థాయిలో ప్రధమ స్థానం సాధించిన శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 5)**

ఆంధ్రప్రదేశ్ జన విజ్ఞాన వేదిక వారు బద్వేల్ బాలుర ఉన్నత పాఠశాల యందు 4వ తేదీ మండల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ఆ పరీక్షలో 16 పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అయితే గోపవరం మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు కైవసం చేసుకోవడం జరిగినది. పరీక్షల యందు పాల్గొనిన విద్యార్థులు పి మనోజ్, పి పావని, వి మనోజ్ఞ ముగ్గురు విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని పొందినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ కాకా సుబ్రమణ్యం యాదవ్, గౌరవ సలహాదారుడు రామ్మోహన్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎం మల్లికార్జున ,ఎస్‌కె కరీం బాషా, ఐ కిరణ్ కుమార్, పి మార్టినా దాస్, సి మౌనిక, వై రాధా, సి సురేంద్ర, డి గురు బాబు విద్యార్థులను అభినందించారు. విజయానికి కారకులైన విద్యార్థులను ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం యాదవ్ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ రాబోయే రోజులలో ఆధునిక విజ్ఞానాన్ని దృష్టిలో పెట్టుకొని ఇష్టంతో కష్టపడి చదివి చక్కటి భవిష్యత్తుతో మంచి విజయాలను పొందుతూ తల్లిదండ్రులకు, పాఠశాలకు, గురువులకు, సమాజానికి మంచి పేరు తేవాలని తెలియజేశారు.

# మొంథా తుఫాన్‌లో ఉత్తమ సేవలందించిన అధికారులకు సన్మానం



**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, నవంబర్ 5)**

మద్దిపాడు మండల ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన మొంథా తుపానులో ఉత్తమ సేవలు అందించిన మండల అధికారులకు, గ్రామ వార్డ్ సచివాలయం సిబ్బందిను సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతి, మండల స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర పొగాకు సమాఖ్య చైర్మన్ మండవ జయంత్ బాబు, మండలపార్టీ అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మండలపార్టీ సెక్రటరీ మందపల్లి శ్రీనివాసరావు, మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు, మర్నేని రాఘవ, క్లస్టర్ ఇంచార్జి దేవబత్తిన ప్రసాద్, నవ్వులూరి శివకృష్ణ ,బీజేపీ అధ్యక్షులు రమణ, గట్టినేని అయ్యన్న, వద్దెంపూడి శ్రీనివాసరావు, రాయపాటి శ్రీనివాసరావు, దుగ్గినేని నరసింహారావు, గోరంట్ల చిరంజీవి, మండవ శివానందరావు, కాకర్ల విజయ్, నందిగం కోటయ్య, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, దాట్ల శివరామ రాజు, మోపర్తి లాలూ, గడ్డం రవి, దాసరి రమేష్, బేతనముపూడి రాము, ఎద్దు సురేష్, డోప్పా శేషయ్య, భావన్నారాయణ, ప్రభాకర్, వినోద్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.









# పరమ పుణ్యం... పవిత్ర కార్తిక మాసం









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

పరమ పుణ్యం...పవిత్ర కార్తిక మాసం...అనంత పుణ్య ఫలం కార్తీక దీపారాధన... కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తపట్నం సముద్ర తీరానికి భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్త జన సంద్రోహంతో తీరప్రాంతం కార్తీక శోభను సంతరించుకుంది. తెల్లవారుజామునే నుంచే భక్తులు గంగమ్మ ఒడ్డున పుణ్య స్థానాలు ఆచరించారు. సముద్ర తీరంలో సైకత శివలింగాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు.ఒక వైపు మాల దీక్ష దారులతో తీరప్రాంతం ఆధ్యాత్మిక శివను సంతరించుకోగా మరో వైపు కార్తిక దీపాల వెలుగులో తీర ప్రాంతం శోభాయమానంగా వెలుగొందింది. సముద్ర స్నానాలకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు తీర ప్రాంతం వద్ద వైద్య, మున్సిపల్, మెరైన్, పోలీస్ శాఖల సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్ తన బృందంతో బందోబస్తు నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ పరిశీలించారు. సముద్ర తీర ప్రాంతాన్ని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ పరిశీలించారు.



























